సంత్ సేవాలాల్ బోధనలు ఆచరణీయం

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

చిక్కడపల్లి: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు అందరూ ఆచరించాలని, ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బంజారా విద్యార్థి ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయంలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోములనాయక్, నగర గ్రంథాలయ కార్యదర్శి పద్మజ, బంజారా రాష్ట్ర నాయకుడు రాజ్‌కుమార్‌జాదవ్, విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత ప్రసన్న హరికృష్ణ, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, యువజనవిభాగం నాయకుడు ముఠా జైసింహ, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలలక్ష్మి, రఘు, దీపక్ తదితరులు హాజరై సంత్‌సేవాలాల్ సేవలను కొనియాడారు. వేదిక ప్రతినిధులు ప్రసాద్‌నాయక్, శంకర్, శ్రీను, రమేష్, సంజీవ్ రాథోడ్, రామకృష్ణనాయక్, భాస్కర్, వైష్ణవి, ధారవత్‌సుజాత, విద్యార్థి ఉద్యమ నాయకుడు సలీమ్, గాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గం సమాజానికి ఆదర్శం..

కవాడిగూడ: గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంతు సేవాలాల్ నడిచిన మార్గం నేటి సమాజానికి ఆదర్శనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గిరిజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. గురువారం ఇందిరాపార్కు చౌరస్తా గిరిజన నాయకుడు రాథోడ్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ.. సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకటేష్, కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్‌డీ. సాయికృష్ణ బీఆర్ఎస్ నేతలు రాజశేఖర్‌గౌడ్, గిరిజన నాయకులు శంకర్‌నాయక్, శేఖర్, సురేష్,రాజు, నందు, మోహన్, గణేష్, నాయకులు ప్రభాకర్, సంతోష్, పాస్‌పోర్టు శ్రీనివాస్ గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇందిరాపార్కు చౌరస్తాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

సమాజ అభివృద్ధికి సేవాలాల్ విశేష కృషి..

కాచిగూడ: సమాజ అభివృద్ధి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు అన్నారు. సోమవారం బీజేపీ నగర కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ.. గిరిజనుల కోసం సేవాలాల్ ఎంతో కష్టపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సేవాలాల్ చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఆయనను గౌరవించాలని గౌతమ్‌రావు సూచించారు. గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కృష్ణాగౌడ్, శ్యామ్‌రాజ్, క్రాంతి పాల్గొన్నారు.



సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేత డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు



హోమంలో పాల్గొన్న సోములనాయక్, పద్మజ, రాజ్‌కుమార్‌జాదవ్ తదితరులు

‘ట్రాన్స్’కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో ఉన్న ట్రాన్స్ జెండర్స్ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని భూమిక ఎడిటర్ కొండవీటి సత్యవతి డిమాండ్ చేశారు. 2011 లెక్కల ప్రకారం దేశంలో ఐదు లక్షల మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారని ఇప్పుడు దేశం మొత్తంలో సుమారు 16 క్షల వరకు ట్రాన్స్‌జెండర్స్ ఉంటారన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆమె కోరారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాక్ష్యం, సిద్ధి, గౌరవ్, టీపీఎస్‌కే సంయుక్తాధ్వర్యంలో గరిమ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిత్యావసర సరుకులకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండవీటి సత్యవతి మాట్లాడుతూ.. బాల్యం నుంచే వివక్షకు గురౌతున్న ట్రాన్స్‌జెండర్స్‌ను ప్రభుత్వం గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు. ఇటు కుటుంబం, సమాజంలో చీదరింపులకు గురవుతూ.. దిక్కులేని పక్షంలో బిక్షాటన చేసే దుస్థిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నైపుణ్యం కలిగిన ట్రాన్స్‌జెండర్స్‌ను గుర్తించి వారికి ఉపాధి, గుర్తింపు కార్డులు, ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆమె కోరారు. ట్రాన్స్‌జెండర్స్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను సైతం అమలు చేయాలని కోరారు. వీ-హబ్ సీఈఓ దీప్తి రావుల, నేషనల్ నెట్ ఆఫ్ ట్రాన్స్‌జెండర్స్ పర్సన్స్ అడ్వైజర్స్ రచన, టీపీఎస్‌కే కన్వీనర్ భూపతివెంకటేశ్వర్లు, ముఖుంద మాల, మోనాలిసా, అవంతిక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూమిక ఎడిటర్ కొండవీటి సత్యవతి

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రక్తదానంతో అనేక మంది ప్రాణాలను కాపాడడానికి అవకాశం ఉంటుందని అందుకే రక్తదానం ప్రాణదానంతో సమానమని డాక్టర్ సత్యరత్న అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో గాంధీ ఆస్పత్రి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం విద్యార్థుల్లో గొప్ప స్ఫూర్తిని ఇస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులు రక్తదానం చేయడం వల్ల వారిలో మానసిక ఉల్లాసం పెరుగుతుందని, వారు మరింత ఆరోగ్యవంతులుగా తయారవుతారన్నారు. సుమారు 80 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముదిగొండ భవానీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. విజయేందర్‌కుమార్, అడ్మిన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, సీనియర్ టెక్నీషియన్ ఫరుదుద్దీన్, దేవేందర్, వెంకట్‌నాయక్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యం ఆరోగ్యంపై ప్రధాన పాత్ర

కాచిగూడ: ప్రస్తుతం ఆరోగ్యంలో ఆయుర్వేద వైద్యం ప్రధాన పాత్ర పోషిస్తోందని జీవశ్రీ ఆయుర్వేద ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఫణిశ్రీ కొంటే అన్నారు. ప్రజలకు ఆయుర్వేదం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. జీవశ్రీ ఆయుర్వేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పురలోని మంత్రాలయ శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వే వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యాన్ని సైతం మరో ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యం ఎంతో గొప్పదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత గ్రేస్, డాక్టర్ సత్యదీప వైద్య బృందం వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. రాఘవేంద్ర స్వామి మఠం బర్కత్‌పుర మేనేజర్ రాఘవేంద్ర రావు, జీవశ్రీ బీడీఎం మల్లికార్జున్ తదితరులున్నారు.



ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఫణిశ్రీ కొంటే

పశ్చిమబెంగాల్‌లో మహిళల వేధింపులపై నిరసన

రోడ్డుపై బైటాయించి మహిళా నేతల నిరసన, అరెస్ట్

కవాడిగూడ: పశ్చిమ బెంగాల్‌లో తృణముల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేత షాజాహాన్ షేక్ అతని అనుచరుల లైంగిక వేధింపులు, చిత్రహింసలకు గురైన మహిళలకు మద్దతుగా బీజేపీ మహిళా మోర్చా చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. లైంగిక వేధింపులకు బాధ్యులైన టీఎంసీ నేతను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీ, షాజహాన్‌ల దిష్టి బొమ్మలను దహనం చేసేందుకు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా కార్యకర్తలు పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, షాజహాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ‘మమత బెనర్జీకి హఠావో, బెంగాల్‌కు బచావో’అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు మహిళామోర్చా కార్యకర్తల మధ్య వాగ్వివాదం తోపులాట జరిగింది. ఒక దశలో మహిళా మోర్చా కార్యకర్తలు రోడ్డుపై బైటాయించడంతో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. రోడ్డుపై బైటాయించిన మహిళామోర్చా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ సీఎం ఈ ఘటనపై ఇప్పటివరకు నోరుమెదపకపోవడం అత్యంత దారుణమన్నారు. బెంగాల్‌లో మహిళలకు న్యాయం జరగడం లేదని ఆమె ధ్వజమెత్తారు. మహిళా మోర్చా కార్యకర్తలు అనంతలక్ష్మి, పద్మజ, నిత్యపారిక్, డాక్టర్ పద్మ, గీతారెడ్డి, విజయలక్ష్మి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌యాదవ్‌కు అభినందనల వెల్లువ

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌కు రాజ్యసభ సీటును కేటాయించడంపై ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనిల్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్నం నాగభూషణంగౌడ్, లింగాల శ్రీకాంత్‌గౌడ్‌లు తమ అనుచరులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

కాచిగూడ: కాంగ్రెస్ పార్టీ నుంచి సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్ గురువారం రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ చేసిన సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ ఎం.రాజ్‌కిరణ్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. బీసీ వర్గానికి చెందిన అనిల్‌కుమార్‌యాదవ్ నేతృత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



అనిల్‌కుమార్‌యాదవ్‌ను అభినందిస్తున్న రాజ్‌కిరణ్

చిక్కడపల్లి: కాంగ్రెస్ పార్టీ పక్షాన రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన సికింద్రాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్‌ను ఆ పార్టీ గాంధీనగర్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ అభినందించారు. గురువారం సాయంత్రం అనిల్‌ను కలిసి అభిషేక్ శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. బోలక్‌పూర్ మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్ పాల్గొన్నారు.



అభిషేక్ కెన్నడీ, వాజీద్ హుస్సేన్ తదితరులు

ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా మోహియుద్దీన్

ముషీరాబాద్: జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 (ముషీరాబాద్) డిప్యూటీ కమిషనర్‌గా ఖాదర్ మోహియుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సర్కిల్-15 డీఎంసీగా పనిచేస్తున్న తిప్పర్తి యాదయ్య బదిలీపై హయాత్‌నగర్ సర్కిల్‌కు వెళ్లగా.. ఆయన స్థానంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఖాదర్ మోహియుద్దీన్ ప్రమోషన్‌లో భాగంగా సర్కిల్- 15 డీఎంసీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమావేశమై సర్కిల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, ఇతర పనులు, శాఖల పనితీరును సమీక్షించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పౌరులకు పారదర్శకంగా సేవలందించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.



ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా రవి

ముషీరాబాద్: ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.రవి బాధ్యతలు స్వీకరించారు. నగర పోలీస్ కమీషనర్ జనవరి 30న జరిగిన బదిలీల్లో భాగంగా గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.రవి ముషీరాబాద్ ఎస్‌హెచ్ఓగా వచ్చారు. పలు కారణాల వల్ల 15 రోజుల అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చిక్కడపల్లి ఏసీపీ, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పుస్తకావిష్కరణ

కవాడిగూడ: తెలుగు సాహిత్య సంస్థల లక్ష్య సాధనను వివరిస్తూ.. టీ.వీ.ఆర్ కృష్ణ రచించిన ‘ఆధునిక తెలుగు సాహిత్య సంస్థలు’ అనే పుస్తకాన్ని గురువారం సాయంత్రం హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లోని రవ్వా శ్రీహరి వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు గౌరీశంకర్, చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

మధ్యప్రదేశ్ సీఎంకు సత్కారం



కాచిగూడ: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ నగరానికి వచ్చిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద కిషోర్‌యాదవ్ గురువారం ఘనంగా సత్కరించి అభినందించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

చిక్కడపల్లి: హైదరాబాద్ నగర గ్రంథాలయ పర్సన్ ఇన్‌చార్జిగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ పళని కదిరవన్ నియమితులయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నగర గ్రంథాలయ చైర్‌పర్సన్‌ను తొలగించడంతో ఆ పోస్టులో పర్సన్ ఇన్‌చార్జిగా పళని బాధ్యతలు స్వీకరించారు.

ఉచిత ఫిజియోథెరఫీ చికిత్స

కాచిగూడ: పక్షవాతంతో బాధపడేవారికి అందిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ చికిత్సను ఈనెల 24వ తేదీ వరకు 10 రోజుల పాటు కాచిగూడ శ్యామ్‌మందిర్ ప్రాంగణంలో అందిస్తున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు తెలిపారు. కీళ్ల నొప్పులకు ఆధునిక పరికరాలతో ఉచిత చికిత్సతో పాటు ఉచిత ఫిజియోథెరపీ కిట్లను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. సేవ కేంద్రానికి రాలేని వారికి వారి ఇంటివద్దే మొబైల్ సేవలను అందజేస్తామన్నారు. వివరాలకు సెల్ 9949238492.

తప్పుడు ప్రచారం చేస్తే తిప్పికొడతాం

‘జీటీఎన్జీఓస్’ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్

కాచిగూడ: బీటీఎన్జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీపై తప్పుడు ప్రచారం చేస్తున్న కొంత మందితో అప్రమత్తంగా ఉండాలని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణ గౌడ్ సూచించారు. సొసైటీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సొసైటీలో అవకతవకలకు పాల్పడిన కొందరిని కార్యవర్గం తొలగించిన విషయం గుర్తుచేశారు. అయితే, అప్పటి నుంచి కొంతమంది సొసైటీపై ఆరోపణలు గుప్పిస్తున్నారని దుయ్యబట్టారు. సొసైటీలో ఏమైనా మార్పులు అవసరమైతే సర్వసభ్య సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జి.మల్లారెడ్డి, జి.రాజేశ్వర్ రావు, ఎ.శ్రీనివాస్, ఎస్.ప్రభాకర్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రావు, కేశియా నాయక్, పి.శ్రీధర్ రెడ్డి, టి.విష్ణువర్ధన్ రెడ్డి, రషీదాబేగం, జె.అరుణజ్యోతి, ఎస్.సంధ్యారాణి, ఇ.నరసింహ రాజు, కె.దామోదర్, జి.ఎక్‌నాథ్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ

జోష్ తగ్గని బుక్ ఫెయిర్



పుస్తక ప్రదర్శనలో జూలూరి గౌరీశంకర్, కత్తి పద్మారావు తదితరులు

కవాడిగూడ: నగరంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనకు జోష్ తగ్గడం లేదు. రోజు రోజు పుస్తక ప్రియుల సంఖ్య పెరుగుతోంది. ఈ సందర్భంగా బుక్‌ఫెయిర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గురువారం రవ్వా శ్రీహరి వేదికపై పలు నూతన పుస్తకాలను ఆవిష్కరించారు. కత్తి పద్మారావు రచించిన ఈ దేశం మాది పుస్తకావిష్కరణ సభకు హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, ఆచార్య కొలకనూరి ఇనాక్, కేంద్ర సాహిత యువ పురస్కార అవార్డు గ్రహీత పసునూరి రవీందర్, సాహితీవేత్తలు జీ.వి రత్నాకర్, నర్సింగ్‌రావుల హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. శ్రీరామోజు హరగోపాల్ రచించిన శాసనాల సంకలనం ‘కొత్త తెలంగాణ శాసనాల’ పుస్తకావిష్కరణ జరిగింది. ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ దామరాజు సూర్యకుమార్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. చరిత్రకారుడు శివనాగిరెడ్డి, జూలూరి గౌరీశంకర్, బీ.వీ భద్రగిరీష్, పాండురంగారావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మురళీకృష్ణ అధ్యక్షత వహించారు.

డీసీఎంల ఎంట్రీ సమయం పెంచాలి

చిక్కడపల్లి: గ్రేటర్ హైదరాబాద్‌లో డీసీఎం గూడ్స్ వాహనాల ఎంట్రీ సమయం పెంచాలని బీపీటీఎంఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు నిర్వహిస్తున్న రాజకీయ సమ్మెకు బీపీటీఎంఎం దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ యూనియన్ (బీఎంఎస్ అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని బీఎంఎస్ కార్యాలయంలో రవిశంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు ఎం.డీ.హాబీబ్‌లతో కలసి మాట్లాడారు. డీసీఎం వాహనాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, రాత్రి 9నుంచి ఉదయం 8 గంటలకు వరకు అనుమతి ఇవ్వాలన్నారు. డీసీఎం, గూడ్స్ వాహనాల డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని లేదంటే ఉద్యమ బాట తప్పదని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, గ్రేటర్ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, జహంగీర్, డీసీఎం యూనియన్ నాయకులు అన్వర్, శ్రీనివాస్, వసీం, అక్బర్, శంకర్‌యాదవ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం ఎంబీసీ జాతీయ సంఘాల సమితి రాష్ట్ర కమిటీ కార్యాలయం తరపున సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖలు రాశామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్ర అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని వెలుగులోకి తెచ్చే విధంగా ఆమె ఉద్యమ చరిత్రను 5వ తరగతి పాఠ్యాంశాల్లో చేర్చారన్నారు. పోరాట యోధురాలైన చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి మరిచిపోకుండా తెలంగాణ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

22న ‘సాయి మై మెజీషియన్’ ఆధ్యాత్మిక కార్యక్రమం

నల్లకుంట: బాగ్ అంబర్‌పేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో ఈనెల 22న ‘సాయి మై మెజీషియన్’ ఆధ్యాత్మిక కార్యక్రమం ఉంటుందని శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ పాలకమండలి ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం 6.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అంతర్జాతీయ విద్యా అవార్డు గ్రహీత, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, రచయిత డీఐ జాన్ జయవాహి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



ముషీరాబాద్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ పిలుపునిచ్చారు. గురువారం ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఠా జైసింహ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే ఆయుధమని, పాలకుల తలరాతను మార్చే సామాన్యుడి అస్త్రం ఓటు అని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తప్పొప్పులను సవరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌చారి, తలారి శ్రీకాంత్‌ముదిరాజ్, భీమర్తి అశోక్, దీన్‌దయాల్‌రెడ్డి, వెంకటేష్, ఇమ్రాన్ ఖురేషి, జావిద్‌ఖాన్, భాస్కర్, శ్రీనివాస్, బుజ్జి వెంకటేష్ తదితరులున్నారు.

ఘనంగా ధర్మబిక్షం జయంతి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ ధర్మబిక్షం 102వ జయంతి వేడుకలు బాగ్‌లింగంపల్లిలోని బీసీ భవన్‌లో ఘనంగా జరిగాయి. గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ధర్మబిక్షం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ ఐక్య సాధన సమితి , బీసీ ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ ప్రముఖులు చీమల జగదీష్‌యాదవ్, మోహన్, గంగాధర్, శ్రీహరి, హరీష్‌రూడా, దుమ్మేట వెంకటేశం, ఆశోక్, ఉపేంద్రయాదవ్, దివ్యశ్రీ, మాధవి తదితరులున్నారు.

సైనికుల త్యాగాలు చిరస్మరణీయం



అంబర్‌పేట్: దేశంకోసం జవాన్ల త్యాగం చిరస్మరణీయమని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు తెలిపారు. పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు గురువారం ఛే నంబర్ చౌరస్తాలో మాజీ మంత్రి కృష్ణయాదవ్‌తో కలిసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు కె.నర్సింగ్‌యాదవ్, శ్యామ్‌రాజ్, మూల రవీందర్‌గౌడ్, కె.రవీందర్, ఎస్. శ్రీధర్‌గౌడ్, ఎస్.రాజేష్ తదితరులున్నారు.

కనులపండువగా మహా పూర్ణాహుతి



చిక్కడపల్లి: ఆర్టీసీక్రాస్‌రోడ్డులోని శ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీలక్ష్మీపద్మావతి వేంకటేశ్వరస్వామి సమేత స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం మహాపూర్ణహుతి మంత్రపుష్పం పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బలిహరణ, కోలాటాలు, వసంతోత్సవం, చక్రస్నానం, ధ్వజారోహణం, మూగబలి, ద్వాదశప్రదక్షిణలు, పవలింపుసేవ, రుత్విక్‌స్నానం నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ధర్మాధికారి కళా జనార్దనమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చర్చిలపై దాడులను అరికట్టాలి

ముషీరాబాద్: రాష్ట్రంలోని చర్చిలు, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ కాంగ్రెస్ వారియర్స్ అధ్యక్షులు జి.భరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్ కెనడి, సభ్యులు బిషప్ డాక్టర్ విలియం సింగం, సి.డానియల్, అడామ్, ఏస్తేర్‌రాణి, శాంసన్, ప్రసాద్, అబ్రహంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గోల్కొండ చౌరస్తాలోని ఎంబీ చర్చిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నగర శివారు జన్వాడా గ్రామంలో చర్చి, క్రైస్తవులపై దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీలను కోరారు. దీనిపై త్వరలో డీజీపీకి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ నెల 18న ఆదివారం దాడులకు నిరసనగా తమ సంఘం ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైతే ఇందిరాపార్కు వద్ద భారీ ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

ఇళ్లు కోల్పోయిన బాధితులకు దీక్షకు మద్దతుగా..

చిక్కడపల్లి: స్వామివివేకానందనగర్‌లో ఇళ్లు కోల్పోయిన బాధితులు చేపడుతున్న నిరసన దీక్షకు గురువారం ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నేతలు సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్, నరేష్‌లు మాట్లాడుతూ.. గత 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కోర్టు నోటీసుల పేరుతో అధికారులు కూల్చడం హేయమైన చర్య అన్నారు. కూల్చిన చోటే బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు ఎంఆర్‌పీఎస్ మద్దతుగా నిలుస్తుందన్నారు. మల్లికార్జునమాదిగ, నరసింహమాదిగ, మహేష్‌మాదిగ, అరుణ్‌మాదిగ, శివ, వెంకటే ష్, దేవేందర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు త్రినాథరావుకు ఆత్మీయ సత్కారం

చిక్కడపల్లి: మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ‘విన్నవించుకోవా చిన్నకోరిక శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు మల్లెల వసుంధర ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఈనెల 17న సాయంత్రం 4.30 గంటలకు ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు చింతలపూడి త్రినాథరావుకు ఆత్మీయ సత్కారం జరుగుతుందని వివరించారు.